

# శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానము - గండి క్షేత్రం

మారెళ్ళ మడక గ్రామం, చక్రాయపేట మం॥, వై.ఎస్.ఆర్. కడప జిల్లా.

శ్రీరామచంద్రుని స్వహస్తములచే లిఖించబడి పవిత్ర పాపాఘ్ని నది తీరమున వెలసియున్న శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానమునకు గాను దాతల నుండి నిత్యాన్నదాన పథకమునకు శాశ్వత నిధులు సమకూర్చుటకు సహకరించవలసినదిగా కోరడమైనది.

అన్ని దానములలోకెల్ల అన్నదానము మిన్న

ఉదార స్వభావులైన భక్తులు అన్నదాన పథకము నిర్విరామముగా జరుగుటకు సహాయ సహకారములందించి శ్రీ వీరాంజనేయ స్వామివారి అనుగ్రహం పొందగలసరని మనవి

1. అన్నదాన ట్రస్టు రిజిష్టరు కాబడినది. 2. 80జి ప్రకారం ఆదాయపన్ను రాయితి కలదు.

ఈ క్రింది విధముగా కూడా విరాళాలు చెల్లించవచ్చును
Assistance Commissioner అకౌంట్ నెం. 91063438863
ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, చక్రాయపేట, IFSC Code : APGB0002072

చైర్మన్ & ధర్మకర్తల మండలి సభ్యులు సహాయ కమీషనర్ / కార్యనిర్వహణాధికారి



# సూర్య

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 13 నవంబర్ 2024 : పేజీలు 8


# విభిన్న ప్రతిభావంతులకు అండగా కూటమి ప్రభుత్వం

### వారి సమస్యలు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం

### విభిన్న ప్రతిభావంతుల భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తా

### తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉంటుందని,వారి పెన్షన్లు కానీ వారి భవిష్యత్తు కానీ పూర్తి భరోసా అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు  ఎల్లప్పుడూ విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉంటారని, ఆయనతోపాటు ఆయన సైనికులుగా తాము కూడా ఎల్లప్పుడూ రాజంపేట పార్లమెంటు స్థాయిలో, అసెంబ్లీ స్థాయిలో విభిన్న ప్రతిభావంతులకు తోడుగా నిలుస్తామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.గురువారం నాడు రాజంపేట న్యూ ఆంధ్ర కల్యాణ మండపంలో జరిగిన విభిన్న ప్రతిభావంతుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యత అని,ఇప్పటికే అధికారంలోకి వచ్చిన వెంటనే భారీగా పెన్షన్లు పెంచి వారికి భరోసా కల్పించామని,మిగిలిన సమస్యలను కూడా రాష్ట్రస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,జిల్లాస్థాయిలో వారికి అండగా నిలిచేందుకు తాము ఉన్నామని,ముఖ్యంగా రాజంపేటలో విభిన్న ప్రతిభావంతుల భవన నిర్మాణానికి తన వంతు సహకారాన్ని తప్పకుండా అందిస్తానని ఆయన తెలియజేశారు. అనంతరం క్రీడల్లో రాణించిన వివిధ ప్రతిభావంతులను ఆయన ఘనంగా సన్మానించారు.అనంతరం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ని విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం వారు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం,మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,బిజెపి జనసేన పార్టీలో ముఖ్య నాయకులు, విభిన్న ప్రతిభావంతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించండి

### - ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవల పనితీరు మరియు వసతులను మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో ఆసుపత్రి వివిధ విభాగాలు,ముఖ్యంగా మరుగుదొడ్లు, ఐసీయూ, ఎక్స్‌రే, స్కానింగ్ వసతులను ఎలా నిర్వహిస్తున్నా యనేది ఆయన పరిశీలించారు. ప్రజలకు మంచి సేవలు అందించేందుకు, ఆసుపత్రి సిబ్బంది,డాక్టర్లు మరియు నర్సుల సహకారం ఎంతో కీలకమన్నారు.ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపడేందుకు,డాక్టర్లు,నర్సులు తమ సేవలను మరింత శ్రద్ధగా అందించాలని ఆయన తెలియజేశారు.ప్రజలకు ఉత్తమమైన ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను సరిగ్గా నిర్వర్తించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.అలాగే,ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావడమేగాక,ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గాయత్రి వైద్యులు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



### రైల్వే గుర్తింపు సంఘాల ఎన్నికల్లో

## ఎంప్లాయిస్ సంఘ్ ఘన విజయం



నందలూరు మండలంలో ఈ నెల 4,5,6 తేదీలలో జరిగిన రైల్వే సంఘాల గుర్తింపు ఎన్నికలలో సౌత్ సెంట్రల్ ఎంప్లాయిస్ సంఘ్ గుంతకల్ డివిజన్ లో విజయం సాధించింది అని నందలూరు బ్రాంచ్ ప్రెసిడెం ట్ పెంచలయ్య, సెక్రెటరీ రవిశంకర్ తెలి పారు. నందలూరు ఎంప్లాయిస్ సంఘ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించి సంఘం నినాదాలు చేస్తూ ,బాణాసంచా కాలుస్తూ, విజయోత్స ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగాలకు తాము చేసి సహాయం ను వారు ఈ ఎన్నికలో ఓటు రూపం లో సంఘ్ విజయానికి సహకరించారని రవి శంకర్ అన్నారు. ఉద్యోగులు అందించిన సహ కారంతో సంఘ్ నాయకులు మరింత రెట్టింపు ఉత్సాహంతో ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు చేయడం జరిగింది అని వారు అన్నారు. పోటీ చేసిన 5 సంఘాలలో డివిజన్ స్థాయి లో ఎంప్లాయీస్ సంఘ్ గెలుపు సాధించడం అంటే జోనల్ సెక్రెటరీ రాఘవయ్య పై ఉద్యోగులకు ఉన్న నమ్మకం అని తెలిపారు. ఇక ముమ్ముందు కూడా ఉద్యోగస్తులకు ఏవైనా సమస్యలు ఎదురైనా వారికి ఎంప్లాయిస్ సంఘం తోడుగా ఉంటూ ముందుకు పోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నందలూరు ఎంప్లాయిస్ సంఘ్ నుండి రాజేశ్వరయ్య ,నాగరాజు , నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను విస్మరిస్తున్న పాలకులు

## ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: దేశంలోని ప్రజలం దరికీ ఒకేలా న్యాయం జరగడం లేదని, అధికారం డబ్బు, కులం, మతాన్ని ఆధారంగా చేసుకుని న్యాయం ఒక్కొక్కరికి ఒక్కోలా జరుగుతుంద ని, అర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు, సమాన విలువ లు కలిగి ఉండాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా రాజ్యాం గంలోని చట్టాలను రూపొందించారని, అధికార అండతో దానికి తూట్లు పొడుస్తున్నారని, న్యాయ వ్యవస్థలో అందరికీ ఒకేలా న్యాయం కాకుండా ఒక్కొక్కరికి ఒక్కోలా న్యాయం జరుగుతుందని, అందుకు నిదర్శనమే ప్రొఫెసర్ సాయిబాబా కు జరిగిన తీరు అద్దం పడుతుందన్నారు.దేశంలో జరుగుతున్న అన్యాయాలను సామాన్య ప్రజలకు సైతం వివరించటానికి వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కడప నగరం లోని హరిత హొటల్ నందు ఆదివారం ఉదయం 10 గంటలకు" చట్టం అందరికీ సమానమేనా అనే సెమినార్‌ను నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజనీతి శాస్త్రవేత్త, పౌర హక్కుల ఉద్యమంలో 40 సంవత్సరాలపాటు పనిచేసిన ప్రొఫెసర్ హరగోపాల్ రానున్నారని ఈ సభ ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అనేక విషయాలు వివరించ పడతాయని జిల్లా నలుమూలల ఉన్న మేధా వులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు ఉద్యోగులు, చట్టాలపై తెలుసుకోవాలి ఆసక్తి కలిగిన వారు, వివిధ ప్రజా సంఘాలకు చెందిన వారు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో, ఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి సిద్ధ రామయ్య, ఆర్సిపి నగర్ కార్యదర్శి మక్బుల్ భాష.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన




లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని కామసముద్రం గ్రామపంచాయతీలో గ్రామ సమైక్య సంఘానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరవ్వడం జరిగింది. మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అక్కడ సభ్యులకు రైతులకు ప్రకృతి వ్యవసాయంపైన అవగాహన కలిగించడం జరిగిందన్నారు. శనగ, టమోటా, ఇప్పుడు ఉన్న పంటలకు పురుగు నివారణ కొరకు ఉమ్మెత్త ద్రావణం డెమో చేసి చూపించడం జరిగిందన్నారు. సంఘం సభ్యుల ఇంటిదగ్గర వేసిన కిచెన్ గార్డెన్ వెరిఫికేషన్ వేసి వాటిని పరిశీలించడం వారికి కొన్ని సూచనలు ప్రతి సభ్యురాలు కూడా ఇంటిదగ్గర కూరగాయలు ఆకుకూరలు వేసుకొని ఎలాంటి పురుగుమందులు రసాయనాలు లేకుండా పండించుకొని తినడం వల్ల ఆరోగ్యాలు మెరుగుపరుచుకొని వాతా వరణ కాలుష్యాన్ని తగ్గించుకుని ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో గణ ద్రవ జీవామృతాలు కషాయాలు వాడుకొని నాణ్యమైన పంటలను పండించు కుని తినాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, ఆనిమేటర్స్ మాబునీ, సులోచన, ఐసిఆర్‌పి సాహితి,దివ్య సంఘం లీడర్స్ హాజరు కావడం జరిగింది అన్నారు.

# విజయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంచూరి సూర్యనారాయణ రెడ్డి , అరవ శ్రీనివాసుల రెడ్డి





అట్లూరు, మేజర్ న్యూస్: గురువారం బద్వేల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు విజయమ్మ జన్మదినం సందర్భంగా ప్రముఖ క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు, మంచూరి సూర్యనారాయణ రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ టిడిపి నాయకుడు అరవ శ్రీనివాసుల రెడ్డిలు విజయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుడు ఆమెకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని భవిష్యత్తు ని మరింత శోభాయామానంగా ఉండాలని నిండు నూరేళ్ల సంపూర్ణ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు ప్రజాసేవ చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు

# తప్పు చేస్తే శిక్ష తప్పదనే భయం వచ్చేలా అధికారులు పని చేయాలి

## కలెక్టర్లకు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశం

రెవెన్యూ వ్యవస్థల పట్ల ప్రజల్లో మళ్లీ నమ్మకాన్ని పునర్ నిర్మించాలని జిల్లా కలెక్టర్లకు, అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ శాఖపై ఇచ్చిన ప్రజెంటేషన్ పై ఆయన స్పందిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని, ఇప్పుడు ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ గాడిలో పెడుతూ వస్తున్నానని చెప్పారు. అయితే అన్ని వ్యవస్థలను గాడిన పెట్టడం ఒక ఎత్తు అయితే, ఒక్క రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టడం మరో ఎత్తని అన్నారు. ప్రభుత్వంలో అత్యంత కీలకమైన శాఖ రెవెన్యూ శాఖ అని అలాంటి శాఖలో జరిగిన తప్పులు, అవకతవకలు అన్నీ ఇన్నీ కావని అన్నారు. పాలకులు వస్తుంటారు, వెళుతుంటారు. కానీ భూమి, ప్రజల ఆస్తి శాశ్వతమని, అది వారి భవిష్యత్తు తరాలకు కూడా ఆధారమన్నారు. అలాంటి భూమి పత్రాలపై, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ పాలకుడు బొమ్మలు వేసుకున్నారన్నారు. వాటిని తొలగించడానికి ఇప్పుడు ప్రజలు పన్నులు రూపంలో చెల్లించిన ప్రజాధనం రూ.37 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు . ఫ్రీ హోల్డ్ భూములను కాజేశారు. ఎన్‌ఆర్‌ఐ లకు వారి తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తులు కూడా కాజేశారు. వారిని భయబ్రాంతులకు గురి చేశారు. లోపభూయిష్టమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్టు తెచ్చి పట్టాదారు పాసు పుస్తకాలపై వాళ్ల బొమ్మలు వేసుకున్నారు. ఇప్పుడు మనం వీటన్నిటినీ చక్కదిద్ది, భూమిని పోగొట్టుకున్న అభ్యాగులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వానికి వచ్చిన ఫిర్యాదుల్లో దాదాపు 70 శాతం ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయన్నారు. ప్రధానంగా కడప, తిరుపతి, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అక్రమాలు ఎక్కువగా జరిగాయని తెలిపారు. ఇప్పుడు ఈ తప్పులన్నీ సరిచేసి తప్పు చేసినవారికి చట్ట ప్రకారం శిక్షపడేలా చేయాలని, బాధితుల్లో ఒక నమ్మకం కల్పించాలన్నారు. పోలీసులకు అందుతున్న ఫిర్యాదుల్లో సైతం 50 శాతం ఫిర్యాదులు రెవెన్యూ విభానికి సంబంధించినవే ఉన్నాయని, వీటిని పరిష్కరించడానికి జిల్లా కలెక్టరు, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీలతో ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి పరిష్కరించాలన్నారు. రికార్డులన్నీ పరిశీలించి బాదితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అలాంటి ఈ వ్యవస్థపై మనం మళ్లీ నమ్మకాన్ని రీబిల్డ్ చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలు, వచ్చిన ఫిర్యాదులపై ఒక కాలపరిమితి పెట్టుకుని అధికారులు ఒక లాజికల్ ముగింపుకు రావాలన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును విచారించి అందులో వాస్తవాన్ని నిర్ధారించాలన్నారు. కట్టుదిట్టమైన చట్టాలు తెచ్చాం, వాటిని సమర్థంగా వినియోగించుకుని తప్పు చేసిన వారికి శిక్ష తప్పదనే భావన కల్పించి భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి తప్పు చేయకుండా భయపడేలా చేయాలన్నారు. అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడలన్నారు.

**మీ శక్తి ఏంటో చూపించండి - ఆర్పీ సిసోడియా**

రెవెన్యూ శాఖ పట్ల ప్రజల్లో సన్నగిల్లిన నమ్మకాన్ని మళ్లీ నిలబెట్టడానికి రెవెన్యూ సదస్సులు ఒక మంచి అవకాశమని, రెవెన్యూ, సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. రెవెన్యూ శాఖపై ఆయన కలెక్టర్ల సదససులో మాట్లాడారు. రెవెన్యూ శాఖకు వచ్చిన ప్రతి ఫిర్యాదును కలెక్టర్లు పరిష్కరించాలని చెప్పారు. కలెక్టర్లకు విశేష అధికారాలున్నాయని, ఆ పవర్ ఏంటో చూపించాల్సిన తరుణం వచ్చిందన్నారు. హనుమంతుడి శక్తి ఏంటో హనుమంతుడికి తెలీ దన్నట్లు చాలా మంది కలెక్టర్లకు తాము ఎంత శక్తిమంతులో తెలీదనే రీతిలో ఉన్నారని చమత్కరిం చారు. తల్లిదండ్రుల నుంచి భూములు రాయించుకుని వీధుల్లో వది లేసిన బిడ్డలను విచారించి వారిని నెల రోజుల జైల్లో పెట్టగల అధికారం కూడా కేంద్ర ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. ఇలాంటి చట్టాలను అధికారులు సమ ర్థంగా వినియోగిస్తే వీధుల్లో అనాథలుగా తిరిగే తల్లిదండ్రులు కనిపించరని అన్నారు.

**డిజిట్ లాక్ వేరొకరికి ఇవ్వొద్దు ...** జిల్లాల్లో ఎమ్మార్వోలు ఎవ్వరూ కూడా తమ డిజిటల్ లాకర్ ఇంకెవరికీ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మార్వోలు తమ డిజిటల్ కీని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చి వారిపైన ఆధారపడి పనిచేయించిన దాఖలాలు ఉన్నాయని చెప్పారు. అలా ఎవరైనా చేస్తే వారికి కఠిన శిక్ష తప్పదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్లు పరిశీలన జరపాలన్నారు. అన్ని ఎమ్మార్వో, ఆర్డీఓ కార్యాలయాల వద్ద సర్వేలియన్స్ కెమెరాలు పెట్టామన్నారు. జిల్లా కలెక్టర్లు ఫేస్ ఆఫ్ ది గవర్నమెంటు లాంటి వారని కలెక్టర్లు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. మీ అధికారాలన్నీ ఉపయోగించి మళ్లీ రెవెన్యూ శాఖ ప్రతిష్ఠకు ప్రాణం పోయాలని కలెక్టర్లను కోరారు.

# ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

## డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఎస్‌ఐ జయరాములు

కడప రూరల్ మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండా లని, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, రిమ్స్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ జయరా ములు, అన్నారు.శాంతి సేవా సొసైటీ ఐదవ ఆవిర్భావం, దినోత్సవం,అయ్యూరి మునెయ్య జన్మ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని, సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం రిమ్స్ జనరల్ హాస్పిటల్ నందు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇతరులకు సేవ సహాయం చేయటానికి పెద్దపెద్ద ధనవంతులు కానవసరం లేదని వారికి లక్షల కోట్ల ఉండవలసిన అవసరం లేదని, నీకు ఉన్నదానిలో కొంత భాగాన్ని నీ చుట్టూ ఉన్న వారికి సహాయం చేయడం ఎంతో పుణ్యకార్యం అని అన్నారు. శాంతి సేవా సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నా యని, పేదలకు, ఆపదలో ఉన్నవారికి, అనాథలకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు భవిష్యత్తు రోజుల్లో మరిన్ని సేవా సేవా కార్యక్రమాలు నిర్వహించా లని సూచించారు ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి మద్దూరి మోహన్, విజయ్ కుమార్, మనోహర్, స్రవంతి, అమృత, బాబురావు, వినోద్, శీను తదితరులు పాల్గొన్నారు.

# చీకటి జి ఓ 145 ను వెంటనే రద్దు చేయాలి

## అధ్యక్షుడు బొగ్గుల గురప్ప

కడప లీగల్ మేజర్ న్యూస్: న్యాయవాసుల పాలిట శాపంగా మారిన చీకటి జి ఓ145 ను వెంటనే రద్దు చేయాలనీ కడప న్యాయవా దుల సంఘం అధ్యక్షుడు బొగ్గుల గురప్ప డిమాండ్ చేశారు. జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరసన దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా గురప్ప మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర బార్ అసోసి యేషన్ ను కాని, న్యాయవాద సంఘాలతో కాని చర్చించకుండా నిర్ణయం తీసుకోవడం సరికాద న్నారు. ప్రజా ప్రతినిధులే కొందరు కేసుల నిమిత్తం తిరుపతికి తిరగాల్సిన ఆగత్యం ఏర్పడు తుందన్నారు. ఎవరి సలహాతో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుపై వెంటనే స్పందించకపోతే పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాగా నేటి దీక్షలో అధ్యక్షుడు గురప్ప, చంద్ర, విక్రమ్‌లతో పాటు పలువు రు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో కోటిరెడ్డి, కోటిరెడ్డి రామసుబ్బమ్మ విగ్రహావిష్కరణ

## కడప శాసనసభ్యులు ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి



కడప మేజర్ న్యూస్ కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఈరోజు ఉదయం 10 గంటలకు కళాశాల ఆవరణంలో కోటిరెడ్డి కోటిరెడ్డి రామసుబ్బమ్మ విగ్రహ ఆవిష్కరణ కోటిరెడ్డి వారసులు ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ జయభారత్ రెడ్డి , డాక్టర్ సుదర్శన్ రెడ్డి , కడప శాసన సభ్యులు ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు జిల్లా ఇన్చార్జి రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీంభాష, తెలియ జేశారు. ఈ సందర్భంగా కడప శాసనసభ్యులు శ్రీమతి మాధవి రెడ్డి గారు మాట్లాడుతూ శ్రీమతి కోటిరెడ్డి రామసుబ్బమ్మ,శ్రీ కోటిరెడ్డిగారు గొప్ప స్వాతంత్ర సమరయోధులని, సేవాగుణం గల అత్యంత దాతృత్వంగల మహనీయులని, స్వాతంత్ర పోరాటంలో అలుపెరుగని పోరాట పటిమ గల ఉన్నత వ్యక్తిత్వం గల గొప్ప స్వాతంత్ర సమర యోధులని, మహాత్మ గాంధీ గారికి సమకాలీకులని, ఇంతటి గొప్ప మహనీయులు అయిన కోటిరెడ్డి దంపతులు అప్పటి కాలంలోనే ఎంతో ముందు చూపుతో మహిళా విద్య కోసం, మహిళాభ్యున్నతి కోసం ఎంతో ఉదార స్వభావముతో ఎంతో కృషి చేసి కడప పట్టణంలో మహిళా కళాశాలను స్థాపించడం జరిగిందని, ప్రస్తుతము కోటి రెడ్డి వారసులు తమ తల్లిదండ్రుల వారసత్వాన్ని కొనసాగిస్తున్నారని కళాశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారని, ఇలాంటి ఉదార స్వభావం గల కోటిరెడ్డి కుటుంబం కడప పట్టణ ప్రజలకు ఒక గొప్ప వరం అని పేర్కొనెను. ౧ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులను పాల్గొన్నారు.

## కొత్త బాధ్యతలు చేపట్టిన ఎస్సైని కలిసిన జనసేన నాయకులు



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మండలం కొత్తసబ్ ఇన్స్పెక్టర్ నరసింహుడు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆదేశాల మేరకు వారి సహోదరుడు పోతుల హరినాథ్ జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా పూలమాలవేసి సత్కరించారు. కార్యక్రమంలో హీరో షో రూం సురేంద్ర, మొలకలచెరువు ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఆవుల శంకర, ఉత్తన్న,జనసేన సీనియర్ నాయకులు పవన్ రెడ్డి, తోట చంద్ర మోహన్, నాని అర్జున్, సోమశేఖర్, నాగేంద్ర పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో అన్నమయ్య సేవా పురస్కార్

### పోతుగుంట రమేష్ నాయుడు

రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేటలోని ఆంధ్ర కళ్యాణ మండపంలో విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు అయినవారు వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారందరినీ గుర్తించి వారికి అన్నమయ్య సేవ పురస్కారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ వైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదు సమాజంలో ఇతరులకు ఏ విధంగా తీసుకొని విధంగా తమ వంతు బాధ్యతగా ఇతరులకు కూడా సేవ చేయడం నిజంగా వీరందరికీ రెండు చేతులెత్తి నమస్కరించాలనీ ,అన్నీ ఉన్నవారు సమాజంలో స్వార్థంతో ఉన్నవారు ఎక్కువమంది ఉన్నారు. శరీరంలో ఏదో ఒక ఇబ్బందితో ఉన్న దివ్యాంగులు అయిన వీరందరూ ఆత్మవిశ్వాసంతో తమ కాళ్ళ మీద వారు నిలబడి సమాజహితం కోసం సమాజంలో విభిన్న ప్రతిభావంతులు గా ఉంటూ తమ వంతుగా సమాజ సేవ చేస్తున్న వారందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి వారందరినీ గుర్తించి సేవా పురస్కారం ఇవ్వడం చాలా గొప్ప విషయమని వారన్నారు. ఈ కార్యక్రమం విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు సుబ్బ నర్సారెడ్డి, అబ్దుల్ ఖాదర్ తమ భుజాల మీద వేసుకొని కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించినందుకు వారికి వారి కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, జనసేన నాయకులు అధికార కృష్ణ



మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు తమ వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని మీ సమస్యలన్నిటిని ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తమ వంతు సహకారం అందిస్తామని రాజంపేటలో విభిన్న ప్రతిభావంతులు కోసం బిల్డింగ్ ఏర్పాటు కృషి చేస్తామని వారి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు సంఘ సభ్యులు రాష్ట్రంలో పది జిల్లాల నుంచి వచ్చిన అవార్డు గ్రహీతలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్వార్టర్




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ కోటర్స్ నిరుపయోగంగా ఉండడం వలన అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిపోయింది రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్వార్టర్స్ పక్కనే లైబ్రరీ ఉండడం వలన సీనియర్ సిటిజన్లు విద్యార్థులు చదువుకున్న నిరుద్యోగులు లైబ్రరీకి వస్తూ ఉంటారు సాయంత్రం వరకు ఆ పరిసర ప్రాంతాలు బాగానే ఉన్నా రాత్రిపూట అక్కడ మందుబాబులకు కేంద్రంగా మారడం జరిగింది ముందు బాబులు ముందు సీసాలను అక్కడే వేయడం వల్ల అపరిశుభ్రతకు తావిస్తుంది తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న రెవెన్యూ కోటర్స్ తక్షణమే ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు

## మిట్స్‌లో రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు విద్యార్థినులకు రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణపై కలశాలలోని మహిళా సాధికారత సెల్ వారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మరియు రిసోర్సు పర్సన్‌గా చెన్నైలోని ఫెమి 9 – ఋతుసంబంధ పరిశుభ్రత అధ్యాపకులు మరియు వ్యాపారవేత్తలు అయిన అనంత్.ఎం జయశ్రీకెలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత్ మాట్లాడుతూ ఋతు పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం మరియు దానితో సంబంధం ఉన్న కళంకాన్ని తొలగించడం, ఆరోగ్యకరమైన పద్ధతులను ప్రోత్సహించడం వంటి వాటిపై అవగాహన కల్పించడమే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అనంత్ అన్నారు. జయశ్రీ మాట్లాడుతూ ఋతుస్రావం యొక్క జీవసంబంధమైన అంశాలు, రుతుక్రమం సమయంలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత శారీరక, మానసిక శ్రేయస్సును నిర్ధారించడానికి దానిని సమర్థవంతంగా నిర్వహించే మార్గాలు వంటి క్లిష్టమైన అంశాలను విద్యార్థినీలతో చర్చించారు. అమ్మాయిలు వయసులోకి వచ్చాక మొదలయ్యే రుతుస్రావం కొన్ని సంవత్సరాలపాటు వారితోనే ఉంటుంది. నెలకోసారి వచ్చే ఈ సమయంలో కచ్చితమైన జాగ్రత్తలు,పరిశుభ్రతని పాటించాలి. ఇది తెలియక చాలా మంది అమ్మాయిలు లేనిపోని సమస్యలని తెచ్చుకుంటున్నారు. మన దేశంలో చాలా మంది మహిళలు తమ ఆడపిల్లలకి పీరియడ్స్ స్టార్ట్ అయ్యేవరకూ ఈ విషయం



గురించి చెప్పారు. ఆ సమయం వచ్చాక ఎలా శుభ్రంగా ఉండాలో తెలియక ఆడపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సమస్యలు కూడా వస్తున్నాయి. ఈ సమయంలో మీరు ఎంత పరిశుభ్రంగా ఉంటే మీకు,మీచుట్టూ ఉన్న వ్యక్తులకు పర్యావరణానికి కూడా అంత మంచిదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొని,చర్చల్లో పాల్గొని సబ్జెక్టుపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా,కో-ఆర్డినేటర్ డాక్టర్ షణ్ముగ ప్రియా,కవిప్రియ,కృష్ణ వేణి పాల్గొన్నారు.

## రేపు హరిహరసుతుడు శ్రీఅయ్యప్పస్వామి రథోత్సవం

### - జయప్రదం చేయాలని ఆలయ ఉత్సవ కమిటీ పిలుపు

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని అయ్యప్పనగర్ నందు వెలసిన శ్రీఅయ్యప్పస్వామి దేవస్థానంలో 14వ తేది శనివారం గ్రామోత్సవం (రథోత్సవం) భక్తిశ్రద్ధల మధ్య కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుందని శ్రీఅయ్యప్పస్వామి ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ గ్రామోత్సవం శనివారం ఉదయం ఆలయం వద్ద ప్రారంభమై తిరిగి రాత్రికి ఆలయానికి చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున స్వామి వారి భక్తులందరూ గ్రామోత్సవ కార్యక్రమానికి విచ్చేసి స్వామి సేవలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిఏటా ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనవాయితీగా గ్రామోత్సవం కొనసాగుతు వస్తోంది. ఈ నేపథ్యంలో కేరళ వాయిద్యాలు, దేవరెద్దులు, చక్క భజనలు, సాంస్కృతిక కార్యక్రమా లతోపాటు ఊరేగింపు ముందుకు సాగనుంది. అయ్యప్పనగర్ నుండి మెదల య్యే రథోత్సవం స్థానిక సొసైటీ కాలనీ, ఎన్టీఆర్ సర్కిల్, బెంగళూరు బస్టాండ్, టౌన్ బ్యాంక్ సర్కిల్,సిటిఎం రోడ్, బర్మా రోడ్,సుభాష్ రోడ్, నిమ్మనపల్లె సర్కిల్, చిత్తూరు బస్టాండ్, నెహ్రూ బజార్, అప్పారావు వీధుల మీదుగా తిరిగి అయ్యప్ప స్వామి ఆలయం వద్దకు చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో అయ్యప్పమాలదారులు, భక్తులు, పురప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపండి : ఎమ్మెల్యే



మదనపల్లె,మేజర్ న్యూస్ : గ్రామాలలో నెలకొన్న భూసమస్యలను సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందిని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు. గురువారం మండలంలోని సిటిఎం -1 గ్రామపంచాయతీ నందు ఏర్పా టు చేసిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా జోరువానలోనూ ప్రజల భూసమస్యలను ఆలకించి వారి నుం డి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు భూసమస్యల నుండి విముక్తి కల్పించేందుకు కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములు,పేదల భూములను కాపాడడమే ఈ సదస్సుల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎవరైనా రైతులు వారి భూములకు పట్టాదారు పాసుబుక్కులు మంజూరు కాకుండా,ఆన్లైన్ కాకుంటే ఈ సదస్సుల్లో అర్జీలు సమర్పిస్తే వెంటనే వాటిని రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని రైతులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆనంద పార్థసారథి, టిడిపి నాయకులు రెడ్డి రాంప్రసాద్, చల్లా నరసింహులు, మిట్టపల్లి రాజు వెలుగు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం పేరుతో అధిక వసూళ్లకు పాల్పడితే చర్యలు

### - జిల్లా వైద్యశాఖ అధికారిణి డా.శైలజ



మదనపల్లె, మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణంలో ప్రైయివేట్ ఆసుపత్రులను, స్కాన్ సెంటర్లను మదనపల్లి ఆసుపత్రి నందు టిబి, లెప్రసి, ఎచ్.ఐ.వి,బ్లడ్ బ్యాంకులను ఆకస్మికంగా అన్నమయ్య జిల్లా అడిషనల్ డి.ఎమ్.అండ్ ఎచ్.ఓ డాక్టర్ శైలజ తనిఖీ చేశా రు. గురువారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతు కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ ప్రైయివేట్ ఆసు పత్రులను, స్కాన్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేయ డం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను, రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఫైర్ ఆక్సిడెంట్ జరిగినప్పుడు ఎలాజాగ్రత్తలు తీసు కొంటారో సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. సిబ్బందికి ఫైర్ యాక్సిడెంట్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి టిబి, ఎచ్.ఐ.వి, లెప్రసి, బ్లడ్ బ్యాంక్ విభాగాలను తనిఖీ చేసి అక్కడ రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో సూపర వైజర్లు దయాలన్, ఎస్.ప్రభాకర్, శాంతి, టిబి విభాగం సిబ్బంది సుశీల, వనజకుమారి, తరుణ్, సునీత, జయ కుమార్, పుల్లయ్య, పురుషోత్తం, లీలా, భరత్, సుబ్బారెడ్డి, దీప్తి పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట కి పాదయాత్రగా బయలు దేరిన అకేపాటి



నందలూరు మేజర్ న్యూస్: రాజంపేట శాసన సభ్యులు మరియు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయం కు 10వ పాదయత్ర అకేపాడు నుండి భారీగా కార్యకర్తలు, ప్రజలు, భక్తులతో కోలాహలంగా తెల్లవారు జాము నుండి ప్రారంభం అయింది. 8 గంటలకు చెయ్యరు సాయిబాబా ఆలయం వద్ద నందలూరు జడ్పిటీసి ఉషా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. వర్షానికి సైతం లెక్క చేయకుండా భారీ కార్యకర్తలు బస్టాండకు చేరుకుని బాణసంచా కాల్చి స్వాగతం పలికారు. కార్య క్రమంలో మాజీ సర్పం చులు సంఘం అధ్యక్షులు భూమన శివ శంకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, అరిగేలా సౌమిత్రి, అరిగే హరిబాబు, నందలూరు గ్రామ పంచాయతి ఉప సర్పంచ్ ఇబ్బు, బ్యాంక్ నారాయణ, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రహదారి భద్రత శిక్షణ అవగాహనపై జిల్లా స్థాయి సమావేశం

రామాపురం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోడ్డు రవాణా సౌకర్యాలు విస్తరిస్తున్న కొద్దీ, రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా పెరుగుతోందని . ఈ పెరుగుతున్న ప్రమాదాలను నియంత్రించడానికి మరియు ప్రజల జీవనాలను రక్షించడానికి, రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖలు కలిసి రహదారి భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలపైన గురువారం మండలంలోని బిట్స్ కళాశాల నందు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో రామాపురం లక్కిరెడ్డిపల్లి ఎస్సైలు పీవీ సుధాకర్ రెడ్డి, రవీంద్ర బాబులు మాట్లాడుతూ ఆన్లైన్ కంప్యూటర్ రికార్డింగ్. రహదారి భద్రత శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలను ఆన్లైన్లో రికార్డ్ చేయాలనే నిర్ణయం తీసుకున్నామని . దీని ద్వారా ఈ శిక్షణను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసు సిబ్బందికి అందుబాటులో చేయడం సాధ్యమవుతుంది అన్నారు. జిల్లా స్థాయి ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 50 మంది హాజరయ్యారు. వీరు తమ అనుభవాలను పంచుకుని, రహదారి భద్రతను మెరుగుపరచడానికి తమ సూచనలను అందించారు. విస్తృతమైన రోడ్డు రవాణా సౌకర్యాలు మరియు ప్రమాదాలు: పెరుగుతున్న రోడ్డు రవాణా సౌకర్యాలు మరియు ట్రాఫిక్ కారణంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని సమావేశంలో చర్చించడం అయిందన్నారు. ఈ సమస్యను ఎలా నిర్వహించాలనే దానిపై విస్తృతంగా చర్చించారు. రామాపురం సీఐ పి.వి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రతపై వివరణాత్మక ప్రసంగాలు



చేశారు. రోడ్డు ప్రమాదాల కారణాలు, వాటిని నివారించడానికి తీసుకోవలసిన చర్యలు మరియు ప్రజలకు అవగాహన కల్పించా. ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను పాటిస్తే, మనం రోడ్డు ప్రమాదాలను తగ్గించి మరింత సురక్షితమైన సమాజాన్ని నిర్మించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాని మన్నేరు భాస్కర్. పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య



రామాపురం మేజర్ న్యూస్: అప్పులు బాధ తాళలేక జీవితంపై విరక్తి చెంది సానే శివశంకర్ అనే వ్యక్తి బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ పీవీ సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని కసి రెడ్డి గారి పల్లి పంచాయతీ కొత్తపల్లి కు చెందిన సానే శివశంకర్ అప్పులు ఎక్కువై జీవితం మీద విరక్తి చెంది బుధవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో తన ఇంటిలో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు సమాచారం తెలిసిన వెంటనే తమ సిబ్బంది వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. మృతునికి వివాహమై ఒక భార్య మాత్రమే ఉన్నది పిల్లలు లేరనీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# డాక్టర్ జి.వి.ఎస్ బాబుకు గద్దర్ జాతీయ సేవా పురస్కారం

## - వెన్నెల గద్దర్ చేతుల మీదుగా ప్రదానం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మమత స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు కోరుకొండ జాన్ ఆద్వర్యంలో డిసెంబర్ 12వ తేదీన పెద్దలను గౌరవిస్తూ చిన్నవారిని ప్రోత్సహించేందుకు ప్రజా గాయకుడు ప్రజాయుద్ధ నౌక గద్దర్ జాతీయ సేవా పురస్కారం-2024 జాతీయ సదస్సు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా,పి.గన్నవరం సాయితేజ జూనియర్ కళాశాల,శ్రీమతి అన్నా బత్తుల రామామణి కళావేదిక నందు నిర్వహించారు.ఇందులో భాగంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న సేవాపరులు రక్తదాతలు, కవులు, కళాకారులు, ప్రభుత్వ ఉద్యోగులు సమాజ సేవకులు ఎంపిక చేశారు.వారిలో డాక్టర్ జి.వి.సుబ్రమణ్యం బాబు, గ్రేట్ విజన్ సొసైటీ,అన్నమయ్య జిల్లాకి గద్దర్ జాతీయ సేవా పురస్కాంను (సేవరంగం) మమతా స్వచ్ఛందా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ పి.గన్నవరం శాసనసభసభ్యులు గడ్డి సత్యనారాయణ తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ చేతుల మీదుగా గద్దర్ జాతీయ సేవా పురస్కారం - 2024 అందుకున్నారు.ఈ సందర్భంగా గ్రేట్ విజన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు జి.వి.యస్.బాబు గత 21 సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తున్నం నందుకు దక్కిన ఈ పురస్కార్ మరింత బాధ్యతను పెంచిందని,ప్రస్తుతం మన సంస్థ ద్వారా గ్రామీణ



ప్రాంతాలలో ఉన్న నిరుపేదల కోసం జి.వి.యస్ - విద్యా దీపం కార్యక్రమం ఈవెనింగ్ స్టడీ సెంటర్స్ ద్వారా విద్యాదానం చేస్తున్నామని పిల్లల తల్లి తండ్రులకు వృత్తి విద్యా శిక్షణలు ఇప్పిస్తున్నామన్నారు.ఈ అవార్డు మరింత స్ఫూర్తిదాయకంగా మరింత ఉత్సాహంతో పనిచేయడానికి ప్రేరణవుతుందని, మనస్పూర్తిగా డాక్టర్ వెన్నెల గద్దర్ అక్కకి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.

# హెల్పింగ్ మైండ్స్ సేవలు మరింత విస్తృతం చేయడమే లక్ష్యం

## - వ్యవస్థాపకులు అబూబకర్ సిద్ధిక్



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : చలితీవ్రత పెరగడంతో చలికాలం దృష్టిలో ఉంచు కుని బి.కొత్తకోటలో గుడా రాల్లో నివాసం ఉంటున్న అభాగ్యుల కోసం మేమున్నా మంటూ హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు.హెల్పింగ్ మైండ్స్ సభ్యులు ఫయాజ్, ఆరిఫ్, నక్కామహేష్, అబ్దుల్ రెహ్మాన్, సింహాద్రి, ఇంతియాజ్, దాదు, పోలీస్ సిబ్బంది రమణ, హేమంత్ తదితరులు ఈ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అబూబాకర్ సిద్ధిక్ మాట్లాడుతూ ఇప్పటికే తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని,మున్ముందు సేవలను మరింత విస్తృతం చేయడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్నా హెల్పింగ్ మైండ్స్ సంస్థను సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ద్విచక్ర వాహనంలో శబరిమలకు ప్రయాణం

నందలూరు మేజర్ న్యూస్: నందలూరు నుండి శబరిమల కు గురు స్వామి రాజా స్వామి ఆధ్వర్యంలో నాగిరెడ్డి పల్లి లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి గురువారం సాయంకాలం బయలు దేరారు. సుమారు 20 ద్విచక్ర వాహనాల పైన మరియు మిని బస్ లో 100కి పైగా స్వాములు శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్ళడం జరిగింది. గురు స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాము లందరికీ ఇరుముడు లు కట్టి ప్రయాణానికి సిద్ధం చేశారు.



## అన్నదాతకు అండగా వైయసర్సీపి

పులివెందుల మేజర్ న్యూస్ 13.12.2024 వ తేది అనగా రేపు అన్నదాత కు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జిల్లా కలెక్టర్ కార్యలయం వద్ద నిరసన కార్యక్రమానికి మద్దతుగా నిలవాలని వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యం లో పులివెందుల లోని జగన్ సార్ క్యాంప్ కార్యాలయం నుంచి ఉదయం 08:00 గంటలకు రైతు సోదరులు చిన్న సన్న కారు రైతులు , రైతు కూలీలతో పాటు పార్టీ నాయకులు భారీగా బయలుదేరి కడపలో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని నిర్ణయించడం అయినది. కావున వైఎస్సార్సీపీ నాయకులు , కార్య కర్తలు తమ తమ స్వంత వాహనాలతో ఉదయం 08:00 గంటలకు జగన్ సార్ క్యాంప్ కార్యాలయం వద్దకు చేరుకోని అక్కడ నుంచి వైఎస్ అవినాష్ రెడ్డి కాన్వాయ్‌తో పాటు కడపలో జరిగే కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరికి పిలుపునివ్వడం జరిగింది.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ..ఎమ్మెల్సీ



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో. శ్రీ అయ్యప్ప స్వామి పునః విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం ఆలయ సందర్శన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని అయ్యప్ప స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పూలమాలతో సత్కరించి వేద పండితుల ఆశీర్వాదంతో స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు దేవుని ఆశీస్సుల వల్ల సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షు డు సుందర్ రామిరెడ్డి, మున్సిపాలిటీ జేఏసీ కన్వీనర్ యద్దారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, శివయ్య, రమేష్ బాబు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కె.వి సుబ్బారావు, పార్టీ అధికార ప్రతినిధి సింగనమల వెంకటేశ్వర్లు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నీ స్వామివారిని దర్శించుకున్నారు.

## కౌశల్ రాష్ట్రస్థాయి పోటీలకు వేపరాల విద్యార్థులు



జమ్మలమడుగు అర్బన్ మేజర్ న్యూస్: గణితం మరియు సైన్స్ అంశములలో విద్యార్థుల ప్రతిభా పాటవాలను పరీక్షిస్తూ వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే సదుద్దేశంతో భారతీయ విజ్ఞానమండలి నిర్వహించే కౌశల్ క్విజ్ పోటీల లో మైలవరం మండలం వేపరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జి. బాలయ్య తెలియజేశారు. క్విజ్ అంశంలో ఎన్. సుప్రజ, రీల్స్ అంశంలో ఎస్. వెంకట హరిణి ఎంపికయ్యారు.వీరు ఈనెల 30వ తారీఖున విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ పోటీలకు పాఠశాల కోఆర్డినేటర్ గా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు జి. నరసింహులు వ్యవహరిస్తున్నారు. వీరి ప్రతిభను ప్రశంసిస్తూ మైలవరం పీ.హెచ్.సి, అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్. పృథ్వీరాజ్ ఒక్కొక్కరికి రు.500 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. విజేతలను ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందించారు.

## గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహిస్తే తాటతీస్తా

### ఎస్ఐ ఘన మద్దిలేటి



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలో ఉన్న గ్రామాలలో నాటు సారా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలస పాడు ఎస్సై ఘన మద్దిలేటి తెలిపారు. మండలంలో అసాం ఘిక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, పల్లెల్లో సమస్యలు ఉంటే, నిర్భయంగా స్టేషన్కు వచ్చి తెలపాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నలిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆన్లైన్ బెట్టింగ్‌పై నిర్వహించిన, ఆడిన కఠిన చర్యలు తప్పవన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడపరాదు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవు. కలసపాడులో ట్రాఫిక్ రూల్స్ పాటించవలెను. పల్లెల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు తెలియపరచాలన్నారు. మండల ప్రజలు మోసపూరిత కాల్స్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విలేకరుల సమా వేశంలో తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ జన్మదిన వేడుకలు



ఈరోజు నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే కొన్ని రెడ్డి విజయమ్మ జన్మదిన వేడుకలు సందర్భంగా నరసాపురం గ్రామంలో ఉన్న విజయమ్మ అభిమానులు ఘనంగా పిల్లలతో కలిసి వేడుకలు జరుపు కున్నారు ఈ వేడుకలలో కాశీనాయన టిడిపి మండల కోఆర్డినేటర్ హుస్సేన్, బూత్ఇన్చార్జులు పెద్ద హుస్సేన్ పీరా, మహబూబ్ బాషా, మహబూబ్ బాషా, జిలాని భాష, మూడో వార్డ్‌నెంబర్ శ్రీను, ఖదీర్‌భాష పాల్గొన్నారు.

## నేటి యువతకు బ్రౌన్ స్ఫూర్తి కావాలి

### ఆచార్య కె.కృష్ణారెడ్డి

కడప కల్చరల్ మేజర్‌న్యూస్: విదేశీయుడ్కెనా తెలుగును అభిమానించి తెలుగువాళ్ళు కూడా చెయ్యలేని గొప్పకృషి చేసిన సి.పి.బ్రౌన్ స్ఫూర్తితో యువత తెలుగుపై మక్కువ పెంచుకొని భావితరాలకు అందించాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 141వ వర్ధంతి సభను గురువారం బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి అతిథులతో కలసి ముందుగా రాజీవ్ మార్గ్‌లోని బ్రౌన్ విగ్రహానికి, సమావేశ మందిరంలోని సి.పి.బ్రౌన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పందొమ్మిదో శతాబ్దంలో సి.పి.బ్రౌన్ అంత గొప్పగా పరిశ్రమించకుంటే తెలుగుభాషా సాహిత్యాలు అధోగతి పాలయి ఉండేవన్నారు. ఆయన తెలుగుభాషకు అమర సింహుడన్నారు. తెలుగు పుస్తకం గొప్పతనాన్ని విదేశీయులకు చాటిచెప్పాడని అన్నారుప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి ఆచార్య పి.పద్మ మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ తొలిసారి కడపకు కలెక్టర్‌కు సహాయకులుగా వచ్చినప్పుడు అప్పటి కలెక్టర్ హన్‌బరీ తెలుగులో చక్కగా మాట్లాడుతున్న తీరును చూసి ప్రభావితుడ్కె తక్కువ కాలం లోనే తెలుగుపై పట్టు సాధించారన్నారు. అధ్యాపకులు ఆచార్య జి.బాలసుబ్రహ్మణ్యం సి.పి.బ్రౌన్ కేంద్రం సహాయ పరిశోధకులు డా చింత కుంట శివారెడ్డి, డా భూత పురి గోపాలకృష్ణ శాస్త్రి సభాసమ న్వయం చేశారు. డా పొదిలి నాగరాజు, డా టి.వెంకటేశ్వర్లు, కె.రాజారెడ్డి, వరలక్ష్మిలను నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యా లయం తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి, ఆచార్య పి.రమాదేవి, ఆచార్య ఎం.ఎం.వినోదిని, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది, భూపతి రాయల్, శ్యామసుందర్ రెడ్డి, విజయ్, కరీముల్లా, రమణమూర్తి, బాలవికాస్, శ్రీ మారుతి సి.జి.ఆర్, రాజు, కె.ఎస్.ఆర్, విద్యామందిర్ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుస్థిర పాలన - అభివృద్ధి అంశాలపై శిక్షణ



ఖాజీపేట మేజర్ న్యూస్ ఖాజీపేట మండలంలో గురువారం నాడు 2 రోజుల పాటు నిర్వహించనున్న ప్రభుత్వ సుస్థిరపాలన అభివృద్ధి అంశాల మీద శిక్షణా తరగతులనీ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు, ఎంపీడీఓ దివిజ సంపతి ప్రారంభించారు. ఈ సందర్భగా ఎంపీడీఓ దివిజ సంపతి మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా మండలంలోని ప్రతి పంచాయితీ, ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి పరచాలని అందుకు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సమన్వయ పరచుకుంటూ అభివృధిపథంలోకి మండలాన్ని తీసుకెళదామని పిలుపునిచ్చారు. సదరు శిక్షణా తరగతులకు మండల సూపరిండెంట్ వెంకట రమణ, సర్పంచ్‌లు, ఏఎన్ఎంలు, పంచాయితీ కార్యదర్శులు, ఎనర్జీ అసిస్టెం ట్స్, వెటర్నరీ అసిస్టెంట్స్, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

## ఎన్టిరామారావు విగ్రహం ధ్వంసం చేసిన దుండగులు



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని (తల, చెయ్యి) వేరు చేసిన దుండగలు కారణాలు ఎన్నైనా, కార కులు ఎవరైనా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. పెండ్లిమర్రి మండలానికి దగ్గరలోని కొత్త సంగటి పల్లి పంచా యతీ, రేపల్లె గ్రామంలో ఉన్న కొప్పల వెంకటసుబ్బయ్య అలియాస్ బాలకృష్ణ అనే వ్యక్తికి ఎన్టీఆర్ పై ఎనలేని వీరాభిమానం. చిన్న వయసులోనే ఆయనను చూడాలి, కలవాలి అన్న కోరికతో ఎన్నోసార్లు ప్రయ త్నించి సఫలీ కృతమయ్యారు. అలా ఆయనపై అభిమానం పెంచుకున్న వెంకటసుబ్బయ్య తమ ఊరి దగ్గరలోని ఓ ప్రాంతంలో ఐదు సంవత్సరాల క్రితం ఎన్టీఆర్ విగ్ర హాన్ని ప్రతిష్టించి ప్రారంభోత్సవాన్ని అట్టహాసంగా ముగించారు. కాగా విగ్రహ విధ్వంస కారులు ఎవర యినా సరే కఠినమయిన చర్యలు తీసుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు ఎస్పీ గంగిరెడ్డి అన్నారు.

## మీడియా పై దాడి హేయమైన చర్య : శివ నారాయణ





జమ్మలమడుగు అర్బన్ మేజర్ న్యూస్: సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధుల పై దాడి హేయమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల.శివ నారాయణ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభంగా ఉన్నదని అన్నారు.అటువంటి మీడియాకు సమస్యల ప్రశ్నించే హక్కు ఉన్నదని అన్నారు.రాజ్యాంగంలో వాగ్ స్వాతంత్రం ఉందని గుర్తు చేశారు. అటువంటి సందర్భంలో మీడియా సినీ నటుడు మోహన్ బాబుని ప్రశ్నలు అడిగే సందర్భంలో మోహన్ బాబు విచక్షణ రహితంగా పెద్దరికని కోల్పోయి మీడియా ప్రతినిధులపై దాడుకు పాల్పడడం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఖండిస్తున్నామన్నారు. కుటుంబ విషయాలు నాలుగు గోడల మధ్య నలుగురు పెద్దమనుషుల మధ్య కూర్చుని చర్చించుకోవాలని తప్ప ఇలా బహిరంగంగా దాడులకు దిగితే దానిని మీడియా ప్రతినిధులు అడగకూడదని ఇలా దాడులు చేస్తే ఎలా అన్నారు.కావున మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడినటువంటి మోహన్ బాబు పై ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని చేనేత కార్మిక

# కోనగవేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలకు ఆహ్వానము

పులివెందులరూరల్ మేజర్‌న్యూస్ పులివెందుల మండలం ఈ.కొత్తపల్లి గ్రామ పంచాయతీ మోట్నూతలపల్లి గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రం నందు దాతలు మరియు భక్తుల సహకారం తో సంవత్సరం పాటు పౌర్ణమి పూజలు చేయు సంకల్పము లో భాగంగా 2022 మే నెల నుంచి పౌర్ణమి పూజలు ప్రారంభించి 2024 నవంబరు నెల వరకు అనగా 3??1?? వ నెల పాటు పౌర్ణమి పూజలు దిగ్విజయముగా పూర్తిచేసు కొని 14-12-2024 శనివారం శివభక్తుల ప్రోత్సాహంతో పౌర్ణమి పూజలు సాయంత్రం 5 గం.నుంచి గణపతి పూజ, ఏకవార పంచామృత రుద్రాబి, షేకము పూజ కార్యక్రమములు జరుగును. ప్రతిఒక్కరు ఈ పూజ కార్యక్రమము లో పాల్గొని స్వామివారి ఆశీస్సులతో మీ ఇంటిల్లిపాది అందరూ సుఖ సంతో షాలతో ఆనందంగా వుండాలని కోరుచున్నాము రాత్రి 6 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం కలదు.

# ట్రిపుల్ ఐటీ మెస్ ల్లో పరిశుభ్రత పాటించాలి

## ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ విజయ్ కుమార్



వేంపల్లె మేజర్ న్యూస్: ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లోని మెస్ ల్లో పరిశుభ్రత అనేది మెస్ యాజమాన్యం పాటించాలని ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఇడుపులపాయ క్యాంపస్‌లో ఉన్న ఒంగోలు ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు అస్వస్థతకు గురి అయినట్లు పత్రికల్లో వార్తలు రావడంతో గురువారం ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి విజయ్‌కుమార్ విచ్చేశారు. ఇడుపుల పాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో ఉన్న విద్యార్థులకు భోజనం అందిస్తున్న మెస్ లను ట్రిపుల్ ఐటీ అధికారులతో కలిసి వైస్ ఛాన్సలర్ విజయ్ కుమార్ తనిఖీలు చేపట్టారు. వంట చేసే ప్రాంతాల్లో కూడ తనిఖీలు చేసి వంట మాస్టర్‌లకు, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. వంటలు చేసే సమయంలో సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంట గదుల్లో రోజూ నీటితో కడిగి పరిశుభ్రంగా పెట్టాలని కోరారు. నిత్యవసర వస్తువులు నిల్వ చేసిన స్టోర్ గదిని కూడ పరిశుభ్రంగా పెట్టుకొని అప్పుడప్పుడు నిత్యావసర సరుకులను కూడ పరిశీలిస్తు ఉండాలని సూచించారు. భోజనం ద్వారా ఎలాంటి ఘటనలు జరిగిన మెస్ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వైస్ ఛాన్సలర్ హెచ్చరించారు. తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కూడ పరిశీలించి విద్యార్థులకు ఉన్న ఆరోగ్య విషయాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ట్రిపుల్ ఐటీలో ఉన్న సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈయన వెంట రిజిస్టర్ అమరేంద్ర కుమార్, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవి కుమార్, బోజ్జా అనిల్ కుమార్ రెడ్డి, ట్రిపుల్ ఐటీ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాధు మాత సాలమ్మ ఆరాధన మహోత్సవాలు





బ్రహ్మంగారి మఠం మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని తెలుగంగ రోడ్ లో ఉన్న కొత్త బసవపురం సాధు మాత సాలమ్మ ఆశ్రమంలో శ్రీ అవుదూత సాలమ్మ మూడవ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు కమిటీ వారు తెలిపారు. గురువారం ఉదయం గణపతి పూజ భగవద్గీత పారాయణం హరే రామ హరే కృష్ణ భజన వచ్చిన భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 18 బృందాలు భజనలు పాల్గొన్నాయి. మాలే బాల సుబ్బారెడ్డి, భూమిరెడ్డి సుబ్బా నారాయణరెడ్డి, భూమిరెడ్డి పాల సుబ్బిరెడ్డి, ఆకుల సాలమ్మ, లెక్కల సిద్ధారెడ్డి, వల్లెం ముసల్ రెడ్డి, భూమిరెడ్డి కృష్ణారెడ్డి, ఎం.దస్తగిరి, గొల్లపల్లి శ్రీనివాసులు, కడప కృష్ణయ్య, సాదు కృష్ణయ్య, ఆధ్వర్యంలో నిర్వహించారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

## ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి




ముద్దనూరు మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్ లు, అధికారులు కృషి చేయాలని ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని సభా భవనములో స్థానికీకరణ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై సర్పంచులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ముకుంద రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందితే జిల్లా అభివృద్ధి చెందుతుందని దీని ద్వారా రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధి జరుగుతుందని వివరించారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి సర్పంచులు. అధికారులు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర నాయక్, మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి, ఈ ఓ పి ఆర్ డి వీరభద్రుడు, ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ముద్దనూరు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహులు, తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నట్లు ఎంపీడీవో ముకుంద రెడ్డి వివరించారు.

# బ్రహ్మా సాగర్ చివరి ఆయకట్టుకు నీటితడికై పంట కాలవలు పూర్తి చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం బ్రహ్మంగారిమఠం మండల కమిటీ 5వ మహాసభల సందర్భంగా జెండాను ఆవిష్కరణ చేసిన సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ బోలా శ్రీరాములు, అనంతరం మహాసభ ు హరి, రవణమ్మ అధ్యక్షత వహించారు. సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మహాసభలను ప్రారంభించి మాట్లాడుతూ... బ్రహ్మ సాగర్ తెలుగుగంగలో అంతర్భాగంగా నిర్మాణం ప్రారంభమై నేటికీ 39 సంవత్సరాలు కావస్తోందని ఇప్పటికి కూడా బ్రహ్మ సాగరం చివరి ఆయకట్టు వరకు నీటి తడి పంట కాలవలు పిల్ల కాలువలు పూర్తి చేయలేదని వెంటనే 1000 కోట్లు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. పెన్నా నది ఉపనదిగా ఉన్న కుందూ నది వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తోందని రాజోలి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం ద్వారా బ్రహ్మ సాగర్ కు తరలించి మైదుకూరు నియోజకవర్గం లో మూడు మండలాలకు సాగునీరు, త్రాగునీరు అందించాలని శిలాఫలకం వేసి ఐదేళ్లు గడిచిన ఇప్పటివరకు నిధుల కొరతతో ని వెంటనే నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని వారు కోరారు. మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, సిపిఎం మండల నాయకులు ఎస్.గోవింద్, గండి గుర్రయ్య గండి. సునీల్ కుమార్, అజయ్, సుబ్బమ్మ పార్టీ శాఖ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# ఎస్ఐ ఘణ మద్దిలేటికి సన్మానం



కలసపాడు మేజర్ న్యూస్ : ఇటీవల కలసపాడుకు బదిలీ పై వచ్చిన ఎస్ ఐ ఘణ మద్దిలేటిని ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పిల్లి రమణారెడ్డి, ఉపాధ్యాయుడు కారు జె ప్రవీణ్ కుమార్ (చిన్ను) గురువారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కలిసి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా రమణారెడ్డి, ప్రవీణ్ మాట్లాడుతూ గతంలో ఎస్ఐ మద్ది లేటి ఇదే పోలీస్ స్టేషన్లో పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకుని బదిలీ పై వెళ్లారు. తిరిగి మళ్లీ ఆయన ఇదే పోలీస్ స్టేషన్ కు రావడం చాలా సంతోషంగా ఉందని, మండలములో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఎస్ఐ మద్దిలేటి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూస్తానని శాంతి భద్రతలు పై ప్రత్యేక దృష్టి పెడతాను అని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సూర రామకృష్ణా రెడ్డి, ఓసూరి రాజు పాల్గొన్నారు.

# సొంత గృహము లేనిఅర్హత కలిగిన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోండి..!

## బద్వేల్ మున్సిపల్ కమిషనర్



బద్వేల్ మేజర్ న్యూస్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు నూతననూతన గృహ నిర్మాణల కొరకు పీఎం వై2.0 స్కీమ్ ద్వారా గృహనిర్మాణ కొరకు స్వంత ఖాళీ స్థలం అనగా రిజిస్ట్రేషన్ కలిగిన స్థలం అయినా, డికెట్ పట్టా (అనుబంధ ఫారం లబ్ధిదారు పేరుపైన కూడా డూప్లికేట్ నివారించుటలో భాగముగా ఉండాలి.) స్థలం కలిగి ఉండి ఇల్లు కట్టుకోదలచిన వారు సొంత స్థలం లేని వారు కూడా దరఖాస్తు నమోదు చేసుకోనీ సొంత ఇంటి కల నెరవేర్చు కోవాలని మున్సిపల్ కమి షనర్ నరసింహారెడ్డి తెలిపారు.బద్వేల్ పురపా లక సంఘం పరిధిలో ఇప్పటివరకు వరకు 356 మంది దరఖాస్తు చేసుకున్నారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవలెన్నారు. లబ్ధిదా రుడు ఇంటి గృహ నిర్మాణం కొరకు PMAY 2.0 స్కీమ్ ద్వారా నూతన గృహ నిర్మాణల కొరకు మీ పరిధిలోని వార్డు సచివాలయంలో ఉన్న వార్డు ఎమి నిటీస్ సెక్రెటరీ వద్ద/హౌసింగ్ ఆఫీసు/స్వంతంగా(https://pmaymis.gov.in/ PMAYMIS2_2024/ Pmay Default.aspx%) తెలిపిన లింక్ ద్వారా అవసరం అయిన డాక్యుమెంట్ జిరాక్స్ కాపీల ను అందచేసి ఈ నెల డిసెంబర్ 30వ తేది లోపల నమోదు చేసుకో వలసినదిగా ఆయన కోరారు. గత ప్రభుత్వంలో పేదలందరికీ గృహ నిర్మాణ పథకం కింద నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జగనన్న లేఔట్‌లలో ఇంటి స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మాణానికి మంజూరు కానీవారు ఇంటిగృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# గ్రామాల అభివృద్ధికి తోడ్పడండి

## ఎంపీడీవో మహబూబ్ బీ




కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలోని శ్రీ శక్తి భవనంలో గురువారం స్థానికరణ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఎంపీడీవో మహబూబ్ బి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు, సర్పంచులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలను సస్యశ్యామలంగా చూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ మస్తాన్, ప్రేమ్ సాగర్ ఏపీఓ శివశంకర్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ రాము ఈఓపిఆర్డి మురళీమోహన్ మండల లెవెల్ అధికారులు సచివాలయ సిబ్బంది సర్పంచులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు మండలంలోని చిన్న దుద్యాల చెరువు నీటి వినియోగదారుల సంఘం, అలాగే చింతకుంట చెరువు నీటి వినియోగదారుల సంఘంలకు, ఈనెల 14న ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆయా నీటి సంఘాలలోని ఓటర్లు అందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు తగిన ఏర్పాట్లను చేసినట్లు తెలియజేస్తున్నారు. ముద్దనూరు మండలంలోని చింతకుంట చెరువు నీటి వినియోగదారుల సంఘం లో, మొత్తం ఆరు ప్రాదేశిక నియోజకవర్గాలు ఉన్నాయని, ఈ ఆరు ప్రాదేశిక నియోజకవర్గాలలో మొత్తం 573 మంది ఓటర్లు ఉన్నట్లు సంబంధిత ఎన్నికల అధికారి ముకుందా రెడ్డి తెలిపారు. ఇక్కడ ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వివరించారు. ఇది ఇలా ఉండగా ఇక చిన్న దుద్యాల చెరువు నీటి వినియోగదారుల సంఘం కు సంబంధించి, ఈ నీటి వినియోగదారుల సంఘంలో మొత్తం ఆరు ప్రాదేశిక నియోజక వర్గాలు ఉన్నాయని, ఈ ఆరు ప్రాదేశిక నియోజకవర్గాలలో మొత్తం 113 మంది ఓటర్లు ఉన్నారని సంబంధిత ఎన్నికల అధికారి నాగేశ్వర్ నాయక్ తెలిపారు. ఇక్కడ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు వివరించారు.ఈ క్రమంలో ఈ నెల 14న ముద్దనూరు మండలం లోని, ఈ రెండు నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారులు తగిన ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలియజేస్తున్నారు.

## చిన్మయా సత్సంగం రాయచోటి శాఖ ఆధ్వర్యంలో

# గీతా జయంతి ఘనంగా నిర్వహించిన ప్రజలు





రాయచోటి, మేజర్‌న్యూస్: రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలంలోని కేశాపురము గ్రామానికి చెందిన మోరంవారి పల్లి,గుట్టమీద నూతన నిర్మాణంలో ఉన్న శ్రీకృష్ణ సుధామ మందిర ప్రాంగణంలో బుధవారం, గురువారం రెండు రోజులు గీతా పారాయణం ఘనంగా నిర్వహించామని భగవద్గీత గురువు నాగేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్మయ సత్సంగ సభ్యులు గీతాజయంతి సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్మకు అభిషేకం, భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణం, కోలాట భజనలు, హిందూధర్మం సనాతన ధర్మం గురించి వివరించారు. మానవ జీవితం లక్ష్యం చేరుకొనే దిశలో భగవద్గీత మార్గదర్శకం తెలిపారు. కార్య క్రమంలో రాయచోటి ఓంకార సత్సంగం ప్రముఖులు వీరవసంతరాయులు, రిటైర్డ్ తెలుగుపండిట్ ఆధునిక కవి భాస్కరరెడ్డి, మహాలక్ష్మి కోలాటం భజన గ్రూపు నిర్వాహకులు శారదమ్మ ఆధ్వర్యంలో కోలాట భజనలు ఘనంగా నిర్వహించారు. భాస్కర రెడ్డి భజన్మండలి వాయుధ్యబృందం వారు పాల్గొని కృష్ణ భజనలు ఆలపించారు. గ్రామ ప్రజలు భక్తిపారవస్యంలో మునిగిపోయారు. విశ్వహిందూ మహా సంఘ్ భారత్, రాయచోటి శాఖ అధ్యక్షులు శ్రీ కృష్ణ సుధామ మందిర వ్యవస్థాపకులు సుధాకర్‌రెడ్డి స్వామి ఆద్వర్యంలో కార్యక్రమం జరిగినది. రాయచోటి పట్టణంలోని గాంధీ బజార్ నందు శ్రీ గీతాసత్సంగం అధ్యక్షులు శ్రీరామ్ కుమార్ చిన్మయ బాలవిహార్ నిర్వాహకురాలు సృజనమ్మ పట్టణంలోని బాల బాలికలకు భగవద్గీత 701 శ్లోకాలను సంపూర్ణంగా విద్యార్థులకు నేర్పించి గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమం నుండి 30 మంది విద్యార్థిని విద్యార్థు లకు గోల్డ్ మెడల్ సాధించడానికి విశేష కృషి చేసిన నాగజ్యోతి, త్రిపుర జ్యోతి, సరస్వతి వారి వారి శిక్షణ స్థలములలో శ్రీ కృష్ణ భగవాన్‌కి త్రికరణ శుద్ధిగా పూజలు నిర్వహించారు. రాయచోటి పట్టణం శ్రీ రామకృష్ణ వివేకానంద ఆల య ధర్మకర్తల మండలి అధ్యక్షులు, భగవత్ గీత గురువులు శ్రీశ్రీశ్రీ సత్యనారాయణ స్వామి ఆద్వర్యంలో అన్ని ఆలయాలలో శ్రీకృష్ణ పరమాత్మకు విశేష పూజలు నిర్వహించారు. రాయచోటి ఆ.ఓ.పా. అధ్యక్షులుకూనా సుబ్బరాజ ధర్మపత్ని నాగలక్ష్మి తమవంతు సంపూర్ణ సహకారములు అందించారు. చిన్నమండెం పిరమిడ్ ధ్యాన మండలి అధ్యక్షులు ప్రతాప్ వారి సేవలను అందించారు.

# పేదల సొంతింటి కలన సాకారం చేసిన ఘనత చంద్రబాబుదే

### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా




మదనపల్లె, మేజర్‌న్యూస్ : విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పేదింటి ఆడపడుచుల సొంతింటి కల నిజం చేసేందుకు 8 ఏళ్ల క్రితమే టిట్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారు.అనివార్య కారణాలతో పేదలకు అపార్ట్మెంట్ ఇళ్లను తెలుగుదేశం ప్రభుత్వం పంపిణీ చేయలేకపోయింది. ఈ పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం టిట్కో ఇళ్లకుకు రంగులు మార్చిందే కానీ నిరుపేదలకు అందించలేకపోయింది.ఈ నేపథ్యంలో మళ్లీ అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టిట్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.గురువారం టిట్కో ఇళ్ల లబ్ధిదారులకు తాళాలు అందజేసే కార్యక్రమానికి మున్సిపల్, టిట్కో అధికారులు నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టిట్కో ఇళ్లను లబ్ధిదారులకు తాళాలను అందజేసి, రిబ్బను కట్‌చేసి ఇళ్లను ప్రారంభించారు.పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు, లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ నిరుపేద ఆడపడుచుల సొంతింటి కలలను నిజం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనన్నారు.వైసిపి ప్రభుత్వంలో ఒకటిన్నర సెంటు స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించుకోమని లబ్ధిదారులను అప్పులుపాలు చేసిందని ఎమ్మెల్యే షాజహాన్ భాష దుయ్యపట్టారు.ప్రజా పాలన అందించే దిశగా పేదలకు టిట్కో ఇల్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ వి.మనూజ రెడ్డి,కమిషనర్ కె.ప్రమీల,టిట్కో డిఈ దేవిక,హౌసింగ్ డిఈ రమేష్ రెడ్డి, ఏఈ దీన దయాల్ రాజు,మెప్మా సిఎంఎం మధుసూదన్ రెడ్డి, ఆర్పీలు రాణి, యశోద, జాఫర్నిసా, తెలుగుదేశం నాయకులు శ్రీనివాసులు నాయుడు, బెల్లే రెడ్డి ప్రసాద్, షంషీర్, నాగూర్‌వలి, రఘుపతి నాయుడు, కమలామర్రి కృష్ణ,మాజీ కౌన్సిలర్లురాధ, పులిమహాలక్ష్మి, కవిత,నాగమణి, రెడ్డిబ్బా, పురుషోత్తం, వెంకటరమణారెడ్డి,మల్లికార్జున నాయుడు, జెసిబి వేణు, సురేందర్ రెడ్డి, బైగారి రాజానాయుడు, మధు, శ్రీరామవినోద్, గురునాథ్ యాదవ్, రెడ్డి రాయల్, మంజునాథ్, వైసిపి కౌన్సిలర్లు శ్రీనివాసులు, రేణుక, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా "అన్నమయ్య సేవా రత్న పురస్కార్"




రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో రాజంపేట లోని న్యూ ఆంధ్ర ఫంక్షన్ హాల్ లో గురువారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అన్నమయ్య సేవా పురస్కార్ అందించడం జరిగింది. ఈ సభా కార్యక్రమం రాజంపేట అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు సమాజ సేవలో అంతర్జా తీయంగా రాణిస్తున్న క్రీడాకారులు మరింత ప్రోత్సాహ కం అందిస్తే ముందుకు వెళ్తారని తెలియజేశారు అదేవిధంగా. ఈ సమావేశానికి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర నాయకులు గాలి గుణశేఖర్, ప్రోగ్రాం కన్వీ నర్ మల్లు సుబ్బ నరసారెడ్డి,ఉపాధ్యక్షుడు ఖాదర్ భాష,సెక్రెటరీ వెంకటప్రసాద్, జాయింట్ సెక్రటరీ శ్రీను శేఖర్ తదిరులు పాల్గొన్నారు. టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు,జనసేన నాయకులు అతిగారి కృష్ణ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుకుంట రమేష్ నాయుడు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, వైయస్సార్సీపి మాజీ బీసీ సెల్ కన్వీనర్ ఆవుల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. చమ్మర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ భవంతులకు త్వరలో కాలనీలు నిర్మించి కాలనీలు ఏర్పాటు చేసి ఇంటి నిర్మాణాలు చేపిస్తామని అలాగే మీకు ఎటువంటి సమస్యలు పార్లమెంటు స్థాయిలో పరిష్కరించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది. జనసేన నాయకులు అతిగారి కృష్ణ మాట్లాడుతూ నిన్న ప్రతిభావంతులు మనో ధైర్యంతో మెలగాలని ఎటువంటి నిరాశ చెందకూడదని తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలియజేశారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సంఘం చేసేటువంటి కార్యక్రమాలు అభినందనీయమని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు మీరు చేసే కార్యక్రమాలు అన్నింటికీ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది. రాష్ట్ర విహెచ్పిఎస్ అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగులు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి మాజీ బీసీ సెల్ కన్వీనర్ మాట్లాడుతూ ప్రతిభావంతులకు ప్రభుత్వం తరఫునుంచి రావాల్సిన ఏ పథకము రాకపోయినా పోరాటం చేస్తే సాధించుకుంటామని తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి ఆటో క్లేవ్ ను వితరణ చేసిన మదర్ తెరిసా ఫౌండేషన్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ గత కొన్ని రోజుల క్రితం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని విజిట్ చేసిన ప్రజా ప్రతినిధులు వైస్ ఎంపీపీ సీ బాషా, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి కి దంత వైద్యరాలు డాక్టర్ సబిత తమకు వైద్య చికిత్సకి అవసరమైనటువంటి ఆటో క్లెవ్ బాయిలర్ లేదని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి తమ స్వచ్ఛంద సంస్థ మదర్ థెరిసా ఫౌండేషన్ ద్వారా ఆ పరికరాన్ని వితరణగా అందజేస్తామని తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం మదర్ థెరెసా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ చిత్తగిరి ప్రణీత్ రెడ్డి ఆటో క్లేవ్ బాయిలర్ పరికరాన్ని పోరుమామిళ్ల ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు ఈ పరికరాన్ని ఉపయోగించి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న నాగేంద్ర, డాక్టర్ రవి, డాక్టర్ గౌరీ ప్రియ ఫిజియోథెరపిస్ట్ ఆనంద్ సంస్థ సభ్యులు కాజా సాగర్ మురళి భాష పాల్గొన్నారు.

# గణేష్ ఆగ్రో ఏజెన్సీని ప్రారంబించిన రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో గురువారం ఉదయం హీరో షోరూం ఆపో జిట్‌లో దామోదర్ రెడ్డి గణేష్ అగ్రో ఏజెన్సీస్ ప్రారంభోత్సవం సందర్భంగా రిబ్బన్ కటింగ్ చేసి వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి షాపును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వయం కృషితో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక మాజీ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల నాగేంద్ర, ఎంపీటీసీ రౌఫ్, ఇర్ఫాన్, వైసీపీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు నడిపితే కఠిన చర్యలు

### ఎక్సైజ్ సీఐ మల్లిక



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్టు షాపులు నడిపితే కఠిన చర్యలు ఉంటని రాజంపేట ఎక్సైజ్ సీఐ మల్లికా పేర్కొన్నారు. గురువారం రాజంపేట, పుల్లంపేట పెనగలూరు నందల మండలాల లోని మద్యం దుకాణా లను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మద్యం దుకాణాల వద్ద మద్యం తాపించకూడదని యజమానులకు ఆమె గట్టిగా హెచ్చరించారు. చట్ట ప్రకారం మద్యం దుకాణాలు గుడికి బడికి దూరంగా ఉన్నాయని ఆమె తెలియజేశారు.

# నిధులు దుర్వినియోగం వాస్తవమే

## విచారణలో అన్ని బయటపడ్డాయి

## టిడిపి నాయకులు ప్రతాపరెడ్డి, రామ్మోహన్ రెడ్డి



వీరబల్లి, మేజర్ న్యూస్ వీరబల్లి మండలం వంగిమళ్ళ గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయినట్లు అధికారుల విచారణలోనే తేలిపోయిందని ఆ గ్రామ టిడిపి నాయకులు కల్లూరి ప్రతాప్ రెడ్డి, వీరబల్లి సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరి రామ్మోహన్ రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం వంగిమల్ల గ్రామ సచివాలయంలో గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై జరిగిన విచారణ అనంతరం వారు టిడిపి నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. గ్రామంలో అభివృద్ధి పేరు చెప్పి గ్రామ సర్పంచ్ లక్షలలో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. గ్రామంలో వివిధ పనులు చేసినట్లు రికార్డులలో పొందుపరిచారని కానీ అందుకు సంబంధించిన ఎలాంటి బిల్లులు కానీ ఇతర రసీదులు గాని లేకపోవడంతో పాటు గ్రామ కార్యదర్శి సంతకాలు లేకుండానే బిల్లులు స్వాహా చేయడం చూస్తుంటే అవినీతి ఏ మేరకు జరిగిందో అర్థమవుతుందన్నారు. 2022 నుండి అధికారుల సంతకాలు ఎక్కడా లేవనీ, కేవలం రికార్డుల పరిశీలనలోనే అవినీతి జరిగిందని తెలుస్తుందంటే గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ చేస్తే మరింత అవినీతి బయటపడే అవకాశం ఉందన్నారు. గ్రామ నిధులను దుర్వినియోగం చేసిన గ్రామ సర్పంచి పై, అందుకు సహకరించిన అధికారులపై ఉన్నత స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, శేషారెడ్డి, శంకర్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, రామిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మసూద్, తదితరులు పాల్గొన్నారు.

# 15వ తేదీ బహిరంగ సభకు ఎంపీ అవినాష్ రెడ్డికి ఆహ్వానం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల భాకరాపురంలో జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించగా లిజమియత్ ఉలుమా ఎ హిందలి జిల్లా అధ్యక్షులు హమీద్ హుస్సేన్ ఆదేశానుసారం పులివెందుల ముస్లిం సోదరులు మరియు ప్రెసిడెంట్ మౌలానా అబ్దుల్లాహ్ డిసెంబర్ 15వ తేదీ ఆదివారం రోజు జరగబోయే బహిరంగ సభకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైసిపి నాయకులు నూరుల్లాహ్ విలేకరులతో మాట్లాడుతూ యం.పి అవినాష్ రెడ్డి బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి లక్షలాది ప్రజలు మతాలకు పార్టీలకు అతీతంగా కేవలం రాజ్యాంగ సంరక్షణ, దేశ ప్రజల సమానత్వం, దేశ అభివృద్ధి, జాతీయ ఐక్యతే ఎజెండాగా సుమారు 5లక్షల జనాభా జమ అయ్యే విధంగా సంస్థ జాతీయ అధ్యక్షులు మౌలానా సయ్యద్ అర్షద్ మదిని పిలుపునివ్వడం జరుగుతుందని, అందుకు అనుగుణంగానే సంస్థ జాతీయ జనరల్ సెక్రెటరీ ముఫ్తీ మాసూమ్ సాహెబ్ తనదైనశైలిలో ప్రతి జిల్లాలో పర్యటించి ముస్లిం సోదరులతో సభలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దారు అనడంలో సందేహము లేదని వివరించారు. వాటిలో భాగంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ భిన్నత్వం లో ఏకత్వం మన భారతదేశం.. హిందువు ముస్లిములు క్రైస్తవులు ప్రతి మతం వారు వారి వారి మతాలను ఆరాధించుకుంటూనే పరస్పరం ప్రేమ అనుబంధాలతో మెలిగినప్పుడే మన దేశం సుభిక్షంలో ఉంటుం దని తెలియజేస్తూ, మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు కడపకు తప్పకుండా వస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వైసిపి నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూర్ రసూల్..మసీదు ముత్తవల్లీలు సత్తార్, షబ్బీర్, బాషా, షంషూ, మౌలానా అబ్దు కలాం..హాఫీజ్ రజాక్, ఖయూం, ఖాదర్ బాషా, ఇలియాస్, బిలాల్, పలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# సాగునీటి ఎన్నికలని బహిష్కరిస్తున్నాం

## ఖాజీపేట వైకాపా శ్రేణులు



ఖాజీపేట మేజర్‌న్యూస్ ఖాజీపేట మండలం లో శనివారంసాగునీటి ఎన్నికలు జరగాల్సి ఉండగా వాటిని బహిష్కరిస్తున్నట్లు వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి ప్రకటించారు. గురువారం నాడు ఖాజీపేట వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి అగ్రహారం సొసైటీ మాజీ చైర్మన్ రాఘవరెడ్డి ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వానికి సాగునీటి ఎన్నికలు పకడ్బందీగా, చిత్తశుద్ధిగా నిర్వహించాలన్న ఆలోచన లేదని, పైకి మాత్రం సాగునీటి ఎన్నికలని రహస్య ఓటింగ్ ద్వారా బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తా మని ప్రకటనలు చేస్తూ క్షేత్రస్థాయికి వచ్చేసరికి ప్రకటనకి విరుద్ధంగా ఎన్నికలకి సంబంధించిన ఓటర్ల జాబితాను ప్రతిపక్షానికి ఇవ్వకుండా చేయడం బ్యాలెట్ గుర్తుల ద్వారా కాకుండా నంబర్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులంటే మొదటి నుండి చిన్నచూపు కల తెలుగుదేశం పార్టీ రైతులకి సంబంధించిన సాగునీటి ఎన్నికలను సైతం చులకన భావంతో నిర్వహిస్తోందని , చిత్త శుద్ధితో నిర్వహిస్తే ప్రభుత్వం పైన ఉన్న వ్యతిరేకత బహిర్గతమౌతుంది అని భావించి ఒక్కరోజే సమయం ఉన్న ఎన్నికలకి ఓటరు లిస్ట్ ఇవ్వడంలో జాప్యం చేస్తూ మరియు బ్యాలెట్ గుర్తుల ద్వారా కాకుండా నంబర్ల ద్వారా ఎన్నికలు జరుతామని పేర్కొనటం అనేక అనుమానాలకు తావిస్తోంది అని తెలుగుదేశం పార్టీకి చెందిన వారినే ఎన్నుకుందుకు దొడ్డిదార్లు వెతుక్కుంటోందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. నిర్వహణ తీరు, లోపభూయిష్టమైన, చిత్తశుద్ధితో నిర్వహించని సాగునీటి ఎన్నికలని వైకాపా పార్టీ బహిష్కరిస్తోందని వారు ప్రకటించారు. విలేఖర్ల సమావేశంలో ఖాజీపేట వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళి మోహన్ రెడ్డి, అగ్రహారం సొసైటీ మాజీ చైర్మన్ రాఘవరెడ్డి , దుంపలగట్టు సర్పంచ్ రామకృష్ణ రెడ్డి , వైకాపా నాయకులు బుజ్జి , కూనవారిపల్లి సుబ్బారెడ్డి లు పాల్గొన్నారు.

# పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామికి అన్నమయ్య సేవా రత్న పురస్కార్




రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :12 సంవత్సరాల సుదీర్ఘ సేవా కార్యక్రమాలలో ఎన్నో అవార్డులను కైవసం చేసుకున్న చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి అన్నమయ్య సేవా రత్న పురస్కార అవార్డును కైవసం చేసుకున్నారు. ఈ అవార్డును విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం వారు ప్రత్యేకంగా గుర్తించి రాజంపేట పార్లమెంటు నియోజక వర్గం స్థాయి ఉన్నత అధికారుల చేతుల మీదుగా జిల్లా అధికారుల చేతులు మీదుగా విన్న ప్రతిభావంతుల సేవా సంఘం రాజంపేటఅధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, అడ్వైజర్ మురళి పుల్లంపేట అధ్యక్షులు మల్లు సుబ్బ నరసారెడ్డి, పెనగలూరు మండలం అధ్యక్షులు కడప తిరు పాల్, ఉపాధ్యక్షులు మురళి ఆచారి, కోశాధికారి చిరంజీవి, రాష్ట్ర అధికార ప్రతినిధి గుణశేఖర్, రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, పలు రాజకీయ పార్టీ అధినాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ఘనంగా సన్మానించి అవార్డుల ప్రధానం చేశారు. అన్నమయ్య సేవా రత్న పురస్కారం అవార్డు అందుకున్న చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామిని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన అవార్డు గ్రహీతలు ప్రత్యేకంగా అభినందించి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బలిజ సంఘం నాయకులు,.!



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ పట్టణంలో నీ స్థానిక టిడిపి కార్యాలయం నందు గురువారం బద్వేల్ టిడిపి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలపారు అనంతరము అభిమానులు తెచ్చిన కేకును కట్ చేసి అనంతరం కార్యక్రమానికి వచ్చిన నాయకులకు అభిమానులకు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలకు అభినందనలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆమె ఆప్యాయతగా పలకరించిన అనంతరం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన బలిజ సంఘం. జనసేన నాయకులకు ఆమె అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బలిజ సంఘ అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య కొరపాటి సురేంద్ర జనసేన మురళి టిడిపి సీనియర్ నాయకులు లకిడి విజయ్ మస్తాన్ బాబు జనసేన నాయకులు చిన్ని సుబ్బారావు దగ్ధం నాగార్జున బాషికాల శ్రీనివాసులు టిడిపి నాయకులు ప్రశాంత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు విలేకరులు కావలెను.
కడప జిల్లా : కడప, వ్యవసాయం, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు, అర్బన్, దువ్వూరు, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468